నిజామాబాద్ | కామారెడ్డి
వార్త



# మావి న్యూట్రిషన్ పాలిటిక్స్.. కొందరివి పార్టిషన్ పాలిటిక్స్

◆ కామారెడ్డి కలెక్టరేట్ నుంచి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీ ◆ ప్రారంభించిన ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు

**కామారెడ్డి ప్రభతవార్త డిసెంబర్ 21**

కామారెడ్డి కలెక్టరేట్ నుంచి వర్చువల్ మోడ్ లో రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాల్లో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీనీ ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కొనసాగించారు. కామారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో ఆయా జిల్లాల మంత్రులు ప్రభుత్వ విప్ల చేతుల మీదుగా ప్రారంభించారు.

ఆదిలాబాద్–ఇంద్రకరణ్ రెడ్డి
కుమ్రంభీం ఆసిఫాబాద్–బాల్క సుమన్, ప్రభుత్వ విప్
భద్రాద్రి కొత్తగూడెం–పువ్వాడ అజయ్ కుమార్
ములుగు–సత్యవతి రాథోడ్
జయశంకర్ భూపాలపల్లి–ఎర్రబెల్లి దయాకర్ రావు
వికారాబాద్–సబిత ఇంద్రారెడ్డి
నాగర్ కర్నూల్–శ్రీనివాస్ గౌడ్
గద్వాల్–నిరంజన్ రెడ్డి

ఆయా జిల్లాల నుంచి పాల్గొని ప్రసంగించారు. అనంతరం గర్భిణుల వద్దకు వెళ్ళి కిట్స్ పంపిణీ చేశారు. ఇదే వేడుకలో ఏ ఎన్ ఎం లకు చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంబించారు. అనంతరం మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ బిడ్డ కడుపులో పడ్డప్పుడు న్యూట్రీషన్ కిట్.. డెలివరీ అయిన తర్వాత కేసీఆర్ కిట్, గర్భిణిగా ఉన్నపుడు న్యూట్రీషన్ కిట్, బాలింతగా ఉన్నపుడు కేసీఆర్ కిట్ అందజేస్తూ సీఎం మరో అద్భుతమైన పథకానికి రూపకల్పన చేశారు అన్నారు. న్యూట్రిషన్ కిట్స్ గర్భిణులకు వరంగా మారనుందని ఆయన పేర్కొన్నారు. 9 జిల్లాల్లో కిట్స్ పథకం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. మావి న్యూట్రిషన్ పాలిటిక్స్.కొందరివి పార్టిషన్ పాలిటిక్స్ అన్నారు. ప్రజా కోణంలో ఆలోచిస్తూ సీఎం పథకాలు ప్రారంభిస్తున్నారు. మాతా శిశు సంరక్షణకు పెద్ద పీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మరో విప్లవాత్మకమైన పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ఇప్పటికే ప్రారంభించిన కేసీఆర్ కిట్ సూపర్ హిట్ అయింది. ఇదే స్ఫూర్తితో కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లకు రూపకల్పన చేశాం ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనతో పుట్టిన కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ పథకాన్ని ఈరోజు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఇదొక చారిత్రక ఘట్టం అన్నారు. ఎక్కువగా ఎనీమియా (రక్త హీనత) ప్రభావంతో ఉన్న గర్భిణుల సంఖ్య 9 జిల్లాల్లో ఉన్నట్లు గుర్తించడం జరిగిందని. ఇందులో ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్, ములుగు, నాగర్ కర్నూల్, వికారాబాద్ ఉన్నాయని అందుకే జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మొత్తం1.25 లక్షల మంది గర్భిణులకు రెండు ఏఎన్సీల్లో మొత్తంగా రెండున్నర లక్షల కిట్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. దీని కోసం ప్రభుత్వం రూ. 50 కోట్లు ఖర్చు చేస్తున్నదన్నారు. ప్రోటీన్స్, మినరల్స్, విటమిన్స్, ఐరన్ లను పోషకాహారం ద్వారా అందించి రక్త హీనత తగ్గించడం, హీమోగ్లోబిన్ శాతం పెంచడం న్యూట్రిషన్ కిట్ల లక్ష్యం అన్నారు. ఇందులో భాగంగా ఒక్కో కిట్ దాదాపు 2 వేలతో రూపొందించి, కిట్లను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నది. 13–27 వారాల మధ్య జరిగే రెండో ఏఎన్సీ చెకప్ సమయంలో ఒకసారి, 28–34 వారాల మధ్య



చేసే మూడో ఏఎన్సీ చెకప్ సమయంలో రెండో సారి ఈ కిట్లను ఇవ్వడం జరుగుతుంది. 9 జిల్లాల్లోని 231 ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వం ఈ పంపిణీ చేస్తున్నది.

**న్యూట్రీషన్ కిట్లలో ఉండేవి**

%1, కిలో న్యూట్రీషన్ మిక్స్ పౌడర్
2, కిలో ఖర్జూర
3, ఐరన్ సిరప్ 3 బాటిల్స్
4, 500 గ్రాముల నెయ్యి
5, ఆల్‌బెండజోల్ టాబ్లెట్
6, కప్పు
7, ప్లాస్టిక్ బాస్కెట్

రక్త హీనత (ఎనీమియా) గర్భిణుల పాలిట శాపంగా మారుతున్నది. గర్భిణులకు ప్రసవాలు సంక్లిష్టంగా మారుతున్నాయి. ఎనీమియా నివారించడం వల్ల మాతృ మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. మాతా శిశు సంరక్షణ కోసం ఇప్పటికే అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మాతృ మరణాలు తగ్గించడంలో గొప్ప వృద్ధిని నమోదు చేసిందన్నారు. ఈనెలలో విడుదలైన కేంద్ర ప్రభుత్వ శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వే ప్రకారం, రాష్ట్రంలో మాతృ మరణాల రేటు 2014లో 92 ఉండగా, ప్రస్తుతానికి 43కు తగ్గింది. మాతృమరణాలు తగ్గించడంలో దేశంలోనే మనం మూడో స్థానంలో నిలిచాం అన్నారు. ఈ సంఖ్యను మరింత తగ్గించేందుకు గాను కేసీఆర్ న్యూట్రీషన్ కిట్స్ పథకాన్ని అమలు చేస్తున్నది. ఇది గొప్ప మార్పునకు నాంది పలుకనున్నది. సీఎం కేసీఆర్ ప్రజలు అడగకుండానే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. మంచి నీళ్ల కష్టాలు తీర్చారు, బీడీ చేసే మహిళలు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు ఇస్తున్నారు. ఆడపిల్లలు బాగా చదువుకోవాలని గురుకులాలు ప్రారంభించారు. 68 మహిళా డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలు ప్రారంభించారు. పేదింటి ఆడ పిల్ల పెళ్లికి లక్షా 116 ఇస్తున్న ఏకైక ప్రభుత్వం టి ఆర్ ఎస్ ప్రభుత్వం. తల్లి ఆరోగ్యం కోసం ఇప్పుడు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ తెలంగాణ వచ్చాక ఆసుపత్రులు బాగా అయ్యాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 30 శాతం డెలివరీలు 66 శాతం పెరిగాయి. ప్రభుత్వాసుపత్రుల్లో పడకలు 17 వేల నుండి 28 వేల పడకలు పెంచుకున్నము. ఐసియు బెడ్స్ 200 నుంచి 600 వందలకు పేంచుకున్నము. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకుంటున్నాం. ఈ ఏడాది లోనే 12 ప్రారంభించుకున్నం. ఎం ఎం అర్ మనం 2014 లో 92 ఉంటే 43 కు తగ్గించుకున్నాము. తగ్గింపులో దేశంలో రెండో



స్థానంలో ఉన్నాము. మొన్ననే కేంద్రం రెండు అవార్డులు మనకు ఇచ్చిదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాలుగు ఏఎన్సీ చెకప్స్, కేసీఆర్ కిట్లు, అమ్మ ఒడి వాహనాలు, మాతా శిశు సంరక్షణ కేంద్రాల ఏర్పాటు చేశాం. ఇలా ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల వల్ల రాష్ట్రంలో గణనీయమైన మార్పులు వచ్చిందన్నారు. 2014లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 30శాతం ప్రసవాలు జరిగితే, ఇప్పుడు 66 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్నాయి. 2014 నుంచి ఇప్పటి వరకు వచ్చిన మార్పు చూస్తే.. ఇనిస్టిట్యూషనల్ డెలివరీలు–91 నుంచి 99.7 శాతానికి పెరిగాయి.( దేశ సగటు 79) ఎంఎంఆర్ (మాతృమరణాల రేటు, లక్షకు)– 92 నుంచి 43 కు తగ్గింది. (దేశ సగటు 97) ఐఎంఆర్(శిశు మరణాల రేటు, లక్షకు)–39 నుంచి 21 (దేశ సగటు 32) ప్రజల మధ్య ఎలా చిచ్చు పెట్టాలని ఆలోచిస్తారు కొందరు. మావి న్యూట్రిషన్ పాలిటిక్స్ అయితే వారివి పార్టిషన్ పాలిటిక్స్ అన్నారు. జిల్లా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా, మానవత్వంతో తల్లి, బిడ్డ కోసం మంచి కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఈరోజు పుట్టబోయే బిడ్డలే, మన జాతి సంపద. వారు బాగుంటే దేశం బాగు పడుతుందని, కేసీఆర్ కిట్ ద్వారా 16 వస్తువులతో పాటు, తల్లి బిడ్డకు మనం 12 వేల రూపాయలు ఇస్తున్నాం. ఆశ వర్కర్లు అమ్మగా కనిపిస్తున్నారు. గొప్పగా పని చేస్తున్నారు. అరోగ్య శాఖలో ఇంత పని ఉంటుందని మంత్రి హరీశ్ రావు చూపిస్తున్నారు. సీఎం కేసీఆర్ ఆరోగ్య తెలంగాణ లక్ష్యం వైపు రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తున్నదన్నారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తల్లులు ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకున్నారు. అందువల్లే నాడు సాధారణ ప్రసవాలు జరిగాయి. తల్లులు క్షేమంగా ఉంటే సమాజం క్షేమంగా ఉంటుంది. అందుకే సీఎం కేసీఆర్ ,కేసీఆర్ కిట్స్, న్యూట్రిషన్ కిట్స్ ప్రారంబించారు. ఇప్పటివరకు 12 లక్షల మంది కిట్స్ అందుకున్నారు. ఈ దేశానికి కావాల్సింది రాజకీయనాయకుడు కాదు ప్రజా నాయకుడు. ప్రభుత్వాలు పడగొట్టే ప్రయత్నానికి ఉన్నవారు ఎందుకు అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, జెడ్పి చైర్ పర్సన్ శోభ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్, జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇందూ ప్రియ, అధికారులు పాల్గొన్నారు.

## మాతా శిశు ఆస్పత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు**



**కామారెడ్డి ప్రభాతవార్త డిసెంబర్ 21**

కామారెడ్డి మండలం దేవునిపల్లి శివారులో బుధవారం 50 పడకల క్రిటికల్ కేర్ సెంటర్ భవన నిర్మాణానికి రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు భూమి పూజ చేశారు. మాతా శిశు ఆసుపత్రి భవన నిర్మాణం పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ శోభ, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎల్లారెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యేలు సురేందర్, హనుమంత్ షిండే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి, జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్, జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

## రబ్బి పంటకు నీటిని విడుదల చేసిన ప్రజాప్రతినిధులు

**బాల్కొండ, ప్రభాతవార్త**

నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి లక్ష్మీ కెనాల్ ద్వారా రబి పంటలు కొరకు నీటిని ప్రాజెక్టు ద్వారా విడుదల చేశారు. కాలువ ద్వారా యాభై వేల క్యూసెక్కులు లక్ష్మీ కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ క్రమంలో తెలంగాణలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని, కరువుని, వలసలను నివారించడానికి సాగునీటి సౌకర్యం అత్యవసరమని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కలిపి, అన్ని సోర్సుల ద్వారా కనీసం ఒక లక్ష ఎకరాలకు సాగునీరు, మొత్తంగా రాష్ట్రంలో ఒక కోటి 25 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గడిచిన పదేళ్లలో 23 జిల్లాలకు కలిపి 94 వేల కోట్లు సాగునీటి రంగానికి ఖర్చు చేశారు. కానీ, తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వం బడ్జెట్లో సాగునీటి రంగానికి రూ. 1,14,434 కోట్లు కేటాయించింది. ఎంపీపీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.



## జీవన్న గెలుపే లక్ష్యంగా యువత పనిచేయాలి

**నందిపేట్, ప్రభాతవార్త**

ఈరోజు డొంకేశ్వర్ మండలంలోని దత్తాపూర్ గ్రామం లో టీ ఆర్ ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు పొద్దుటూరు అభిలాష్ రెడ్డి ఆధ్వర్యంలో టి ఆర్ ఎస్ యువజన విభాగం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు మరియు ఆరోగ్య సేవలను ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా యువజన విభాగం నాయకులు కార్యకర్తలు పనిచేయాలని జీవన్ రెడ్డి గారిని గెలిపించి మంత్రిగా చూడాలని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది..గ్రామాల్లో ఎంపీ ఆరవింద్ చేసిన అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదని ఎక్కడ చూసినా జీవన్ రెడ్డి చేసిన అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షుడు అల్లరి ప్రశాంత్, యువజన విభాగం గ్రామ శాఖ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఉపసర్పంచ్ దిలీప్, గ్రామ శాఖ అధ్యక్షులు జగదీష్



సీనియర్ నాయకులు టీ.శ్రీనివాస్, భూమేశ్వర్ రాజేశ్వర్ నాయకులు సురేష్ (జధు) బొంత ప్రసాద్ ఇనుష్ పాల్గొన్నారు.

## ఆర్డీవో ఆఫీస్ ముందు సివిల్ సప్లై హమాలీల ధర్నా

**బాన్సువాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త**

బాన్సువాడ మార్కెట్ యార్డ్ నుండి సివిల్ సప్లై హమాలీలు బైక్ ర్యాలీగా తరలి వెళ్లి స్థానిక బాన్సువాడ ఆర్డీవో కార్యాలయం ముందు సివిల్ సప్లై హామీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు, డివిజన్ కన్వీనర్ డి శంకర్ మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీల నిరవధిక సమ్మె ఈరోజుకు 8 రోజులు చేరుకుంది హమాలీల న్యాయమైన డిమాండ్లను పరి ష్కరించాలని ఎగుమతి దిగుమతి రేట్లు క్వింటాల్కు 30 రూపాయలు పెంచాలని దసరా బోనస్ 15000 రూపాయలు చెల్లించాలని స్వీట్ 1500 రూపాయలు ఇవ్వాలని సొంత గోదాము నిర్మించి హమాలీలకు పని భద్రత కల్పించాలని ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రమాద వశాత్తు మరణించిన హమాలీ కార్మికునికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని రిటైర్డ్ అయిన హమాలి కార్మికునికి కనీస పెన్షన్ ఇవ్వా లని హమాలీ కార్మికులకు డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలని వారు అన్నారు హమాలీ కార్మికుల కోరికలు గొంతెమ్మ కోరికలు కావని వారి యొక్క న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే దిగివచ్చి వారి యొక్క డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించకపోతే ఈ సమ్మెను మరింత ఉద్రికం చేస్తామని




వారు వారు తెలిపారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో ఆఫీసులో ఏవో సువర్ణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి సాయిల. బి బాల్ రాజ్. భూమయ్య ఎం సాయిలు తౌరియా అశోక్ హనుమాన్లు రవి ఆర్ సాయిలు బాన్సువాడ పిట్లం బిచ్కుంద ఎల్లారెడ్డి ఎంఎల్ఎస్ పాయింట్ల హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్‌కు ధీటుగా తయారు చేయాలి

**'మన ఊరు మన బడి' పనులను పరిశీలించిన అడిషనల్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



**బాల్కొండ, ప్రభాతవార్త**

ఉమ్మడిబాల్కొండ మండల కేంద్రంలోని పాఠశాలల్లో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తూ అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మన ఊరు – మన బడి కార్యక్రమం కింద చేపడుతున్న పనులు పూర్తయిన పాఠశాలలు, మండల ప్రాథమిక పాఠశాల బోదేపల్లి ,జలాల్పూర్, నాగాపూర్, బస్సాపూర్ ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్థాయి సదుపాయాలతో స్పష్టమైన మార్పును సంతరించుకోవాలని అడిషనల్ కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. బాల్కొండ మండలంలో ఆమే మన వూరు మన బడి పనులను పరిశీలించి, ఉపాది హామి పనులు సాధ్య మైనంత త్వరగా పూర్తి చేయాలని, గ్రీన్ చానల్ ద్వారా నిధులను విడుదల చేయడం జరుగుతుందని అడిషనల్ కలెక్టర్ బరోసనిచ్చారు మండల మోడల్ పాఠశాలలు పనుల నాణ్యతను పరిశీలించి పలు సూచనలను యివ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్నిఉపాధి హామి పనుల పురోగతి పై అడిగి తెలుసుకున్నారు, మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్, అసిస్టెంట్ ఇంజనీర్ వినీత్ కుమార్, ఏపీఓ ఇందిర .బోదేపల్లి సర్పంచ్ నోముల రవి, వైస్ ఎంపీపీ పెండం శ్రీకాంత్, జలాల్పూర్ గడిచంద కల్పన అనిల్, నాగాపూర్, సర్పంచ్ లింబాద్రి, బస్సాపూర్ ఉపసర్పంచ్ జాపు మహేష్, ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, రాజేశ్వర్, పోశెట్టి, రాజారాం, తధితరులు పాల్గొన్నారు పై గ్రామాలలో అడిషనల్ కలెక్టర్ చిత్రా మిశ్రా బుధ వారం ఆకస్మిక తనిఖీలు చేసారు. పాఠశాలలో మన ఊరు – మన బడి కింద కొనసాగుతున్న పనులను పరిశీలించి కీలక సూచనలు చేశారు. నాణ్యతతో పనులు జరిగేలా చూడాలని, ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చాలా వరకు పాఠశాల నిర్వహణ కమిటీలకే పనుల బాధ్యతలు అప్పగించినందున, ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుకోవాలని హితవు పలికారు. గోడలకు ఎక్కడ కూడా పగుళ్లు కనిపించకూడదని, అలాంటి చోట్ల స్క్రబ్ చేయించిన తర్వాత ప్లాస్టరింగ్ పనులు జరిపించాలన్నారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని, ఎస్ఎంసీ ప్రతినిధులు సొంత పనులుగా భావిస్తూ పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. కిటికీలు, తలుపులకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించాలని, పైకప్పు లీకేజీలు ఉండరాదని అన్నారు. బాల్కొండ మండలంలోని వివిధ పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు మన బడి పనులపై సంతృప్తిని వ్యక్తంచేశారు.



## 2023 క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

సోమవంశ సహస్రార్జున క్షత్రియ (ఖత్రి/పట్కర్) ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యములో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశ్వనాధ్ రవీందర్ ఐపీఎస్ ఐజిపి రిటైర్డ్ ,ఆర్టీసీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి అధ్యక్షతన 2023 నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమము హైదరాబాద్ లోని తాడ్ బండ్‌లో గల రాష్ట్ర కార్యాలయములో జరిగింది. డాక్టర్ విశ్వనాధ్ రవీందర్ ఐపీఎస్ ఐసిపి రిటైర్డ్ అఖిల భారత క్షత్రియ సమాజ్ ఉపాధ్యక్షులు విశ్వనాధ్ బాల్ కిషన్ నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా క్షత్రియ సమాజ్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో విశ్వనాధ్ బాలకిషన్ మాట్లాడుతూ క్షత్రియ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమములో ప్రాంతీయ క్షత్రియ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ట%శీ%క్ విష్ణు, ఉపాధ్యక్షులు పూజారి రాజేశ్వర్, కోశాధికారి దినేష్ వైద్య, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు సిరిగిరి రామ్ కిషన్ రావు, విశ్వనాధ్ నర్సింహా రావు, గోరఖ్ శివ కుమార్, నాకోటి సంతోష్, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి జమన్ జ్యోతి శ్రావణ్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు భూమి పూజ

**బాన్సువాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త**

బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలో బీడీకార్మికుల కాలోనిలోని డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు అయిన బేగరి సుజాత, మంద హేమలత కుర్మ సాయిలు గార్ల వారి ఇండ్లకు ముగ్గుపోసి భూమిపూజ చేసిన బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్మన్ నెర్రె నర్సింలు . కార్యక్రమంలో బాన్సువాడ మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ , ఉపసర్పంచ్ , ఆత్మ కమిటీ డైరెక్టర్ మన్నె చిన్న సాయిలు మండల %ంఎ% సెల్ కార్యదర్శి డాక్టర్ సాయిలు, గ్రామస్తులు మంద సాయిలు, బేగరి సాయిలు, టేకుల గోపాల్ ,బేగరి రాజు, కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.



# గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా నీటి విడుదల





**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

రైతు బాంధవుడు,పేదల పక్షపాతి ఆర్మూర్ ఎమ్మెల్యే పియుసి చైర్మన్ నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవన్ అన్న ఆదేశాల మేరకు, ఆర్మూర్ బాల్కొండ నియోజకవర్గాల రైతులు, రబీ సీజన్ వరి నాట్లు వేయడానికి, వ్యవసాయ పంటలకు నీరు కావాలని అడగగానే, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ముఖ్యమంత్రితో మాట్లాడి, గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా నీటి విడుదలను ప్రారంభించడం జరిగింది. రైతులకు దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు రూపంలో పెట్టుబడి సాయం అందిస్తూ, సకాలంలో ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచుతూ, నీటి తీరువా పన్నును రద్దుచేసి, రైతులకు వెన్నుదన్నుగా నిలిచి, రైతు పండించిన పంటలను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తూ, రైతుల ఎకౌంట్లో డబ్బులు వేస్తూ, ఏదైనా అనివార్య కారణాలవల్ల ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే రైతు బీమా రూపంలో ఐదు లక్షల రూపాయల పరిహారాన్ని వారం రోజుల్లో ఇస్తూ, రైతులను రాజు చేస్తున్న దమ్మున్న నాయకుడు, ప్రపంచంలో దేశంలో ఒకే ఒక్క నాయకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అని కొని యాడడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మచ్చర్ల సాగర్, ఉమ్మడ సర్పంచ్ రాముడ పోశెట్టి, కొం దూరు సర్పంచ్ ప్రభాకర్, ఉమ్మెడ ఎంపీటీసీ మనోజ్ రావు, మండల గౌడ సంఘం అధ్యక్షులు ఉల్లి సుధాకర్ గౌడ్, లిఫ్ట్ వైస్ చైర్మన్ ఓంకార్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజలు సకాలంలో కరెంటు బిల్లు చెల్లించాలి

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**



ఆర్మూర్ మండలం పెర్కిట్, కోటార్మూర్ విద్యుత్ విని యోగదారులకు ఈ సందర్భంగా లైన్మెన్ చందు మాట్లాడుతూ సకాలంలో కరెంట్ బిల్లు కట్టు కోవాలని తెలియజేశారు. సకాలంలో బిల్లు చెల్లించడం వలన కరెంట్ డిపార్ట్మెంట్ కు అదనపు (లేట్ ఫీ) చార్జీలు చెల్లించకుండా మీ మీ కరెంట్ బిల్స్ కట్టుకోవాలని మాట్లాడిన లైన్మెన్ చందు. మీ యొక్క ఇంటి కరెంట్ బిల్లులు ,పొలాల లై, వ్యవసాయ, బావి మోటార్ బిల్లులు తీసుకోవడం జరుగుతుంది. పెర్కిట్ గ్రామపంచాయతీ వెనకాల గ్రామ ప్రజలు గమనించి సకాలంలో కరెంట్ బిల్లులు కట్టుకోవాలని తెలియజేశారు.

## పట్టపగలే బాన్సువాడలో చోరీ



**బాన్సువాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త**

బాన్సువాడలో బుధవారం పట్ట పగలే చోరీ జరిగిన సంఘటన చోటుచేసుకుంది. బాన్సువాడ పట్టణంలోని జూనియర్ కాలేజీ దుకాణ సముదాయంలో వీరభద్ర కన్ఫెక్షనరీ షాప్ నిర్వాహకుడు కోటి ప్రవీణ్ ఉదయం దుకాణం తెరవడానికి వినడంతో అతన్ని గమనించిన ముగ్గురు వ్యక్తులు అతను పని ఉందని బయట షట్టర్ వేసి వెళ్లడంతో అతను వెళ్ళిన క్షణాల్లోనే షట్టర్ ను ఓపెన్ చేసి క్యాష్ బ్యాగు ఎత్తుకెళ్లిన సంఘటన చోటు చేసుకుంది .పక్కనే ఉన్న పండ్ల వ్యాపారి వారిని వెంబడించడంతో వారు బైక్ పై పరాలైనట్లు తెలుస్తుంది .పోలీస్ స్టేషన్కు కొద్దివేటి దూరంలోనే ఉన్న ఈ వీరభద్ర ఇన్ఫెక్షనరీ దుకాణంలో చోరీ జరగడం వ్యాపారస్తులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు .వందల సంఖ్యలో వాహనాలు ప్రజలు తిరిగే ప్రదేశాల్లోనే ఇలాంటి సంఘటనలు జరిగితే జన ప్రవాహం లేని ఇతర ప్రాంతాల్లో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు ,పట్టణంలో ఇలాంటి సంఘటనలు సహారా మాములే అన్న విధంగా అప్పుడప్పుడు చోటుచే సుకుంటున్నట్లు పట్టణ ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు ఇలాంటి సంఘటనలు బాన్సువాడ పట్టణంలో జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## ఏపీపీని సత్కరించిన యువ నాయకులు




**బోధన్,డిసెంబర్21 ప్రభాతవార్త :**

బోధన్ కోర్టు సముదాయంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా న్యాయవాది సమ్మయ్య నియమితులైన సందర్భంగా పట్టణ యువ నాయకులు సన్మానించారు. బుధవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో యువ నాయకులు రామకృష్ణ, అరవింద్, వినోద్ లు ఏపీపీ సమ్మయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శంకర్, ఆరీఫుద్దీన్, రఘు, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**గాంధారి, ప్రభాతవార్త**



గాంధారి మండల కేంద్రానికి చెందిన మమ్మాయి సాయిలు(38) సంవత్సరాలు. ద్విచక్ర వాహనంపై మంగళవారం రాత్రి గాంధారి నుండి నేరల్ తండా వైపు వెళ్తూ ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి రోడ్డు కింద వైపుకు దూసుకు పోయింది. తలకు బలంగా గాయాలు కావడంతో ఘటనా స్థలంలో మృతి చెందాడు. మృతుడు మమ్మాయి సాయిలకు ,భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.బుధవారం ఉదయం తండావాసులు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు పరిశీలించారు. తరువాత మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం బాన్సువాడ ఆస్పత్రికి తరలించారు.

## రైతుల రుణాలు వెంటనే మాఫీ చేయాలి

**కమ్మర్‌పల్లి ,ప్రభాతవార్త:**

జనరల్ కౌన్సిల్ ఇచ్చిన పిలుపులో భాగంగా ఎఐపికేఎస్ ఆధ్వర్యంలో మండల,జిల్లా కేంద్రంలో ఈనెల 20 నుండి 27వ తేదీ వరకు జరిగే ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఏఐపికేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సారా సురేష్ పిలుపునిచ్చారు. కమ్మర్ పల్లి మండల కేంద్రం పార్టీ ఆఫీస్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..2014 ఎన్నికల ప్రచారంలో మోడీ అధికారంలోకి వస్తే స్వామినాథన్ సిఫార్సులు అమలు చేస్తామని హామీ ఇచ్చారని,అధికారంలోకి రాగానే స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయకుండా రైతాంగాన్ని మోసం చేశారని ఆయన అన్నారు.అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం పేద, మధ్య తరగతి రైతుల రుణాలన్నీ మాఫీ చేయాలని, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.60 సంవత్సరాలు నిండిన వృద్ధాప్య రైతులకు నెలకు 5000 రూపాయల పెన్షన్ అమలు చేయాలని అన్నారు.ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం పోడు సాగుదారులందరికీ వెంటనే పట్టాలు ఇవ్వాలని,యాసంగిలో మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి.బాలయ్య,బి.అశోక్, జి.కిషన్,టి.బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పనులను నాణ్యతతో చేయించి ఆదర్శంగా నిలవాలి

### ఎంపీడీవో రాములు నాయక్



**ప్రభాతవార్త, ఇందల్వాయి**

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో రాములు నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామాలలో జరుగుతున్న పనుల పైన పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో విలేజ్ పార్క్, వైకుంఠధామాలు, నర్సరీ, ఏవెన్యూ ప్లాంటేషన్, హరితవనాలు, పనులను నాణ్యతతో చేయించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. నిర్లక్ష్యం చేసిన వారి పైన ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలో కూలీల సంఖ్య పెంచి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ,ఇంచార్జ్ ఏపివో రాము, ఇన్చార్జిసి సుప్రజా టి ఏ లు మోతీలాల్ ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు మెట్లు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల దీక్షకు కుల సంఘాల జేఏసీ మద్దతు




**బోధన్,డిసెంబర్ ప్రభాతవార్త :**

బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోధన్ ను జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు అంబేద్కర్ చౌరస్తా లోని కోర్టు భవనం ముందు శిబిరాన్ని ఏర్పాటు చేసుకుని రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. బుధవారం చేపట్టిన ధీక్షలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముసుగు గంగారెడ్డి, న్యాయవాదులు శేఖర్ బోధన్ కర్, జామన్కర్ శ్రీనివాస్, న్యాయవాద గుమస్తాల సంఘం అధ్యక్షుడు వై.గంగాధర్, గుమస్తాలు ఏ.శ్రీనివాస్, ఎన్. కేశవ, జమీర్ ఖాన్ లు పాల్గొన్నారు. కుల సంఘాల జాక్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, ఆప్ నాయకులు జూనైద్ అహ్మద్ లు మూడో రోజు దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. సీపీఐ ఎంఎల్ పార్టీ నాయకులు గుమ్ముల గంగాధర్, అక్కినేని అభిమాన సంఘం అధ్యక్షుడు గంగప్రసాద్ అప్పలు దీక్షకు మద్దతుగా సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సంగం, సి.హెచ్ వి హన్మంతరావు, నాయక్ సాయిలు, తర్ల శంకర్, అడ్లూరి శ్రీనివాస్, బాణోత్ రమేష్, ఖాసిం భాష , అజర్ అహ్మద్, కాంబ్లీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలి

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు పండించిన పంటలన్నిటికీ గిట్టుబాటు ధరలను కల్పించాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, జనరల్ కౌన్సిల్ పిలుపులో భాగంగా సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 20 నుండి 27 వరకు రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర పిలుపులో భాగంగా కుమార్ నారాయణ భవన్‌లో విలేకరుల సమావేశం రైతు ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) నిర్వహించడం జరిగింది. లింగారెడ్డి (జేఏసీ) ఐక్యంగా రచన కమిటీ నాయకులు మాట్లాడుతూ అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఏర్పడడం రైతు పోరాటాలకు శుభసూచికమని అన్నారు.. రైతు సంఘం ఇచ్చిన పిలుపుని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్ మాట్లాడుతూ 2014 పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని పక్కనపెట్టి స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని ప్రతి ఒక్క రైతుని ఆదుకుంటామని చెప్పి సంవత్సరం లోపలనే మేము స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయబోమని సుప్రీంకోర్టుకే తెలిపి మరోసారి 2019 పార్లమెంటు ఎన్నికల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులను మేము అమలు చేస్తున్నమని హామీ ఇచ్చి మరోసారి భారతదేశ రైతులని మోసం చేశారని వారు అన్నారు .2022 నాటికి రైతులు ఆదాయం రెట్టింపు చేస్తానని ఇచ్చిన మాటకు విరుద్ధంగా ఎరువులు విత్తనాలు పురుగుమందులు పెట్రోల్ డీజిల్ నిత్యవసర ధరలు విద్య వైద్యం వంటి అనేక రకాల ధరలను పెంచుకుంటూ అటు రైతు ప్రజలను నిట్ట నిలువునా దోపిడీ చేసే అవకాశాన్ని వ్యాపార వర్గాలకు ఉపచెప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నారు .మరోవైపు వ్యవసాయాన్ని విడిచి పెట్టే విధంగా ఆత్మహత్యలు చేసుకునే విధంగా మోడీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్పుడప్పుడు



కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించిన రైతును ఆదుకునేందుకు చర్యలు ఏమాత్రం కనిపించడం లేదని కేవలం మరోసారి అధికారం చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు తప్ప రైతులకోసం ఏమి చేయలేదని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం పంటలన్నిటికీ కనీసం మద్దతు ధరలు సమగ్ర ఖర్చుల మీద 50% లాభం కలిపి ఇవ్వాలి. కనీసం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం వెంటనే అమలు చేయాలి . పేద మధ్యతరగతి రైతుల రుణాలన్నిటిని మాఫీ చేయాలి ఏకకాలంలో 60 సంవత్సరాలు నిండిన రైతులందరికీ పింఛను నెలకు 5000 రూపాయలు ఇవ్వాలి. పోడు సాగుదారులందరికీ వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలి.అభివృద్ధి పేరిట సేకరించే భూములకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం పునరావాసం కల్పించాలి.పై డిమాండ్ల సాధనకై డిసెంబర్ 20 నుండి 27 వరకు జరిగే ఆందోళన కార్యక్రమంలో రైతుల అధిక సంఖ్యలో పాల్గొని ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని వారు రైతులకు పిలుపునివ్వడం జరిగింది. పాత్రికేయుల సమావేశంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శులు. బి. దేవారం. సురేష్. నాయకులు. వి .బాలయ్య, రైతు ఐక్య కార్యా చరణ కమిటీ నాయకులు మంథని గంగారం, విజయ్ సమావేశంలో పాల్గొన్నారు.

## నాబార్డు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

**సిరికొండ, ప్రభాతవార్త**

మండలంలోని గడుకుల్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో,నాబార్డ్ వారి సౌజన్యంతో, ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకులలో ఉన్నటు వంటి స్కీమ్స్, రుణాలు, ఇన్సూరెన్స్ పథకాలు ,లోన్స్ గురించి ఎంవి రూరల్ ఫోక్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం ద్వారా బుధవారం రోజున గ్రామ ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ముందుగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ప్రజలు బ్యాంకులలో జరిగే లావాదేవీలు, రుణాలు, స్కీమ్స్ తదితర అంశాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అదే విధంగా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం వలన ఇలాంటి ఇబ్బందులు జరగవని, తదితర విషయాల గురించి వివరించారు. అనంతరం మ్యాజికల్ షో ద్వారా కళాజాత బృందం ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె బాల మణి మల్లేష్, బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ రామ్ చరణ్, క్యాషియర్ శ్రీధర్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఏశాల మహేందర్ గ్రామ ప్రజలు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



## దినసరి కూలీల ఆత్మహత్యలలో..

## తెలంగాణ నాలుగవ స్థానంలో నిలవడం సిగ్గుచేటు

### బి.ఎం.ఎస్. ఆర్మూర్ డివిజన్ ఇంచార్జ్ మహేష్ కుమార్

**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**



ఆర్మూర్ పట్టణంలోని మంగళవారం లోక్సభలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ చెబుతూ దినసరి కూలీలు ఆత్మహత్యలలో తెలంగాణ రాష్ట్రం నాలుగవ స్థానంలో ఉందని చెప్పడం జరిగింది.ఈ విషయం గురించి ఆర్మూర్ భారతీయ మద్దూర్ సంఘ్( బి.ఎం.ఎస్) ఆర్మూర్ డివిజన్ ఇంచార్జ్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా నీరు నిధులు ఉద్యోగాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రాన్ని కోరుకున్న ఎంతోమంది కూలీలకు స్థానికులకు నేడు నిరాశ మిగులుతుంది తెలంగాణ ప్రాంతంలో పరిశ్రమలకు ప్రభుత్వం పెద్దపీట వేసింది కానీ దానిలో పనిచేసే కార్మికులు మాత్రం స్థానికులకు ఇవ్వకుండా మిగతా రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలకు ప్రాధాన్యత నివ్వడం వలన స్థానికులకు పని దొరకక పూట గడవడం కష్టంగా మారి కొందరు విదేశాలకు వలస వెళ్లడం జరుగుతుంది మరి కొంతమంది పూట గడవడం కష్టంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో దినసరి కూలీల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి ఈ విషయంలో 2021 సర్వే లెక్కల ప్రకారం దేశంలో నాలుగో స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలిచింది 2014 నుండి 2021 మధ్య 8 ఏళ్ల కాలంలో మొత్తం 23,838 మంది కూలీలు బలవన్ మరణానికి పాల్పడ్డారని 2021లో (4223 )మంది ఆత్మహత్యలు చేసుకున్నారు ఈ విషయంలో తమిళనాడు (7,673) మహారాష్ట్ర 5270 మధ్యప్రదేశ్ (4657) తర్వాత స్థానంలో తెలంగాణ (4223)నిలిచింది .కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ మంగళవారం లోక్ సభలో ప్రస్తావించడం జరిగింది. ఇక్కడ ఉన్న నిర్దిష్ట కూలీ డబ్బులను మిగతా రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలు స్థానికుల కంటే చౌకగానే చేస్తామనడంతో పరిశ్రమ యాజమాన్యాలు మనవారికి కాకుండా వారికే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. దీనితో పని మరియు డబ్బుల విషయంలో స్థానికులు రాజీ పడుతూ వారు చేస్తున్న పనికి తగిన డబ్బులు రాక చాలా ఇబ్బంది పడుతున్నారు.మిగతా రాష్ట్రాల నుంచి వస్తున్న వారు కేవలం కొన్ని రోజులే పని కుదుర్చుకొని వారు తక్కువ ధరకే చేస్తారు తర్వాత వారి స్వరాష్ట్రాలకు వారు వెళ్ళిపోతారు కానీ ఇక్కడే పుట్టిన స్థానికులకు మాత్రం మిగతా రాష్ట్రాల వాళ్లకు ఇస్తున్న కూలీని సంవత్సరం మొత్తం యజమానులు అందజేయడం జరుగుతుంది. దీనివలన శ్రమ దోపిడీ అనేది జరుగుతుంది తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చెప్పినట్లు స్థానికులకే ఇక్కడి పరిశ్రమలలో ముందుగా ప్రాధాన్యత నివ్వాలని కష్టానికి తగిన ప్రతిఫలం లభిం చాలని కార్మికులు కోరుకుంటున్నారు ముఖ్యంగా నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని నందిపేట్ మండలంలోని ఆగ్రో ఫుడ్ ఫ్యాక్టరీ ఆర్మూర్ పరిసర ప్రాంతాల విత్తన ఉత్పత్తి ఫ్యాక్టరీలలో కోళ్ల ఫారాలలో కోళ్ల దానాకు సంబంధించిన ఎన్నో పరిశ్రమలు ఉన్నాయి కానీ వాటిలో పనిచేస్తున్న స్థానికులు ఎంతమంది ఉన్నారు ఒకసారి ప్రజాప్రతినిధులు సంబంధిత పరిశ్రమల యజమానులు ఆలోచించుకోవాలి ఇకనైనా స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని స్థానిక స్థానికులకు మాత్రమే పనిలో ప్రాధాన్యత నివ్వాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ మద్దూర్ సంఘ ఆర్మూర్ మండల అధ్యక్షుడు సాయి రెడ్డి ,ఉపాధ్యక్షుడు పవన్ పండరి నాగనాథ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం గర్భిణీలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న న్యూట్రిషన్ కిట్లను జెడ్ పిటి సి పద్మ నాగభూషణం గౌడ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీల కోసం రాష్ట్ర ప్రభుత్వం బలమైన పౌష్టికాహారాన్ని న్యూట్రిషన్ కిట్టు ద్వారా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ తునికి వేణు, ఎంపీపీ గాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంతు రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ రామచంద్రం, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, ఎంపీడీవో అనంతరావు, ఎంపీఓ ప్రవీణ్ కుమార్, పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు అంబల్ల మల్లేశం, వైద్యులు చంద్రమౌళి, సాయి సింధు, ఫార్మసిస్ట్ వెంకటేశంపాల్గొన్నారు.



## పేద క్రైస్తవులకు బట్టల పంపిణీ

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేద క్రైస్తవులకు బట్టల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బస్వాపూర్ గ్రామంలో బుధవారం ఎంపీపీ గాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని పేద క్రైస్తవులకు బట్టల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిరాస ప్రభుత్వం వివిధ వర్గాల కులాల మతాల వారికి అనుగుణంగా పండుగలో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆదేశాల మేరకు పేద క్రైస్తవులకు బట్టల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున క్రైస్తవులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మ నాగ భూషణం గౌడ్, మండల బిరాస అధ్యక్షులు నరసింహారెడ్డి, ఏయంసీ చైర్మన్ చిట్టెడి భగవంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్రి గోపాల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తుడుం స్వామి, తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు అమరవాది సిద్ధిరామిరెడ్డి, ఉపసర్పంచ్ రామగల్ల బిక్షపతి, నాయకులు కాసాలా బాలా గౌడ్, కాసాల భూమ గౌడ్, పాతూరి రాజు,పాపిగారి యాదగిరి,రామగల్ల దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు వస్తువుల పంపిణీ

**బిక్కనూర్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం రెడ్ క్రాస్ సొసైటీ మండల శాఖ ఆధ్వర్యంలో సొసైటీ మండల అధ్యక్షుడు మద్దూరి నర్సింలు పట్టణంలోని నిరుపేదలకు, ఇల్లు కూలిపోయిన వారికి తార్పాలిన్స్, హైజెన్ కిట్స్, కిచెన్ కీట్స్, రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో నర్సింలు, పట్టణ సర్పంచ్ తునికి వేణు మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, జెడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ బోడ నరేష్, ఆలయ కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంబల్ల మల్లేశం, ఎంపీడీవో అనంతరావు, పంచాయతీ కార్యదర్శి సదాశివ్, రెడ్ క్రాస్ సొసైటీ డివిజన్ కమిటీ



మెంబర్ వెంకటేశం, గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అన్ని మతాలకు సమానత్వం

### సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి

**బాన్సువాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమానత్వం చేయించడమే లక్ష్యమని సభాపతి పూజ శ్రీనివాస్ రెడ్డి బుధవారం స్పష్టం చేశారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న క్రిస్టియన్ సోదర సోదరీమణులకు విందు బట్టల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బాన్సువాడ పట్టణంలోని పిఆర్ గార్డెన్‌లో జరిగిన బాన్సువాడ నియోజకవర్గ స్థాయి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి .పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు. ఈసందర్భంగా స్పీకర్ పోచారం తన సందేశంలో అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు. క్రిస్మస్ వేడుకలు ప్రభుత్వ పక్షాన అధికారికంగా జరుపుతున్న వేడుకలు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహించలేదు. క్రిస్మస్ పండుగ కేవలం క్రిస్టియన్ లదే కాదు, తెలంగాణ రాష్ట్ర ప్రజల పండుగ. అందుకే అందరికీ బట్టల పంపిణీ విందు కార్యక్రమం. పేద




క్రిస్టియన్లు క్రిస్మస్ పండుగ రోజు నూతన బట్టలు ధరించి ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బట్టలను పంపిణీ చేస్తున్నారు. ఇది విలువతో కాదు ప్రేమతో కూడుకున్న కానుక. ప్రపంచంలో అత్యధిక మంది జరుపుకునే పండుగ క్రిస్మస్. ఏ మతమైనా, పవిత్ర గ్రంథమైనా తెలిపేది ఒక్కటే అందరిని ప్రేమించాలి. సమాజంలో దుర్మార్గం తగ్గాలి, అందరూ శాంతి మార్గంలో బతకాలి.

## మన ఊరు మన బడి



**భీంగల్, ప్రభాతవార్త**
భీంగల్ మండలంలో బాబానగర్ గ్రామంలో మన ఊరు-మన బడి కార్యక్రమం లో భాగంగా ఈరోజు యం.పి.యు.పి.యస్ బాబానగర్ పాఠశాలను భీంగల్ యంపిడిఓ గారు,యంఈఓ గారు సందర్శించడం జరిగినది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా పాఠశాలకు టాయిలెట్ మంజూరు కాబడినందున గ్రామ సర్పంచ్ శ్రీ సిద్ధపల్లి రాములు గారికి వెంటనే పని ప్రారంభించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. లక్ష్మీ నారాయణ,సెక్రెటరీ రమ్య,యం.వినోద్,యస్ యం సి ఛైర్మన్ వినోద్ కుమార్,కారోబార్ గంగ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**ప్రభాతవార్త భీంగల్**
భీమ్‌గల్ మండల కేంద్రంలోని బుధవారం లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కరస్పాండెంట్ షఫీ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ షఫీ మాట్లాడుతూ కుల మతాలు భేదాలు లేకుండా సమాజంలో అందరూ కలిసిమెలిసి ఈ సమాజంలో ఎదగాలని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన ఏసు క్రీస్తు జననం, నవ్వు నాటకం కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు.విద్యార్థుల గీతాలాపన, నృత్య ప్రదర్శన హుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రేమ్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ మాణిక్యాల శ్రీనివాస్, పాఠశాల డైరెక్టర్ సన, పాఠశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ నాయర్, వైస్ ప్రిన్సిపల్ భాను ప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు

**మాక్లూర్, ప్రభాతవార్త**
మాక్లూర్ మండలం చిక్లీ గ్రామంలో ఈ రోజు సాయంత్రం 6.30 ని"లకు పోలీసు కమిషనరేట్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రోడ్డు భద్రత నియమాలు గంజాయి మరియు మత్తు పదార్థాల నియంత్రణపై ప్రజలకు మాక్లూర్ ఎస్సై యాద గౌడ్ సూచన మేరకు ఏఎస్ఐ నర్సయ్య మరియు పోలీస్ సిబ్బంది నేరాల నియంత్రణ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.



## మాస్టర్ ప్లాన్‌కు నాకు సంబంధం లేదు

- ఈ మాస్టర్ ప్లాన్ లో రైతులతో సహా నేను కూడా ఒక బాధితున్నే
- రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నారు
- మాజీ మంత్రి మాజీ మండలి ప్రతిపక్ష నేత మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి ప్రభాతవార్త డిసెంబర్ 21**
కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాస్టర్ ప్లాన్ ఇండస్ట్రియల్ జోన్ గ్రీన్ జోన్ లపై విలేకరుల సమావేశం నిర్వహించి మాజీ మంత్రి మాజీ మండలి ప్రతిపక్ష నేత మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ నాపై లేనిపోని ఆరోపణలు చేస్తూ రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధిలని పొందాలని కొందరు చూస్తున్నారన్నారు. మాస్టర్ ప్లాన్ వస్తున్న ఏరియాలో నాకు 13.14 ఎకరాల భూమి ఉన్న మాట వాస్తవమేనని, 15 ఏళ్ల క్రితమే ఆ భూమి కొనుగోలు చేసి ఐదేళ్ల క్రితం రిజిస్ట్రేషన్ చేసుకున్నాను. ఆ భూమిని అమ్మలేదు.. అమ్మకానికి ప్రపోజల్ వచ్చినా అమ్మలేదు మాస్టర్ ప్లాన్ రోడ్డుకు నా భూమి చాలా దూరం ఉంటుందని, మాస్టర్ ప్లాన్ విషయంలో ముందుగా స్పందించి కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ద్వార నేను మాత్రమే నాని సందర్భంగా ఆయన తెలిపారు. ఇబ్రహీంపట్నంలో ఇలాగే భూమి సేకరించి ఒక్కొక్క రైతుకు 5 లక్షలిచ్చి 12 కోట్లకు అమ్ముకున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కోకాపేటలో ఎకరం 60 కోట్లకు అమ్ముకున్నారు. కామారెడ్డిలో భూములను అలాగే అమ్ముకోవాలని కొందరు నాయకులు చూస్తున్నారు అన్నారు. కామారెడ్డి మాస్టర్ ప్లాన్ లో ఇండస్ట్రియల్ జోన్ గ్రీన్ జోన్ లో భూములు పోతున్న నిర్వాసితులతో కలిసి వినతి పత్రం అరవింద్ కుమార్ ఐఏఎస్ చీఫ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ ప్రభుత్వం తో మాట్లాడి ఆ మాస్టర్ ప్లాన్ అమలు కాకుండా చూడాలని కోరుతూ నా పర్సనల్ సెక్రెటరీ ద్వారా వినతిపత్రం పంపించాను అన్నారు. దీనితో అరవింద్ కుమార్ స్పందిస్తూ రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉన్న మాస్టర్ ప్లాన్ ను తప్పకుండా ఆపేస్తామని తెలిపారు అన్నారు.మళ్ళీ సర్వే చేయించి అందరికీ ఆమోదయోగ్యమైన ప్లాన్ ను రూపొందిస్తామని అరవింద్ కుమార్ తెలిపినట్లు సమావేశంలో పేర్కొన్నారు.రైతులకు మద్దతుగా ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుల భూములు పోకుండా నేను ముందు నుండి పోరాటం చేస్తానని హామీ ఇస్తున్నాను అన్నారు. అమాయక రైతులను మభ్యపెట్టి ప్రజల సెంటిమెంట్ను ఆసరాగా తీసుకొని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసేవారి వెంబట తిరిగి రైతులు తమ సమయాన్ని తమ డబ్బులను వృధా చేసుకోవద్దని భూ నిర్వాసితులకు అండగా నేనుంటానని అన్నారు. గురువారం సాయంత్రం లోపు మాస్టర్ ప్లాన్ విషయంలో స్పష్టత వస్తుందన్నారు. - బీజేపీ నేత వెంకట రమణారెడ్డి ఆరోపణలు అర్ధరహితం ఆయనది కాంగ్రెస్ పార్టీ డిఎన్ఏ.. కాంగ్రెస్ పార్టీలో పని చేసిన వ్యక్తి ఆయనకు రమణారెడ్డికి నా చేతుల మీదుగా నాలుగు సార్లు బి ఫార్మ్ ఇచ్చినట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా పోటీ చేస్తా అంటే పార్టీ అధిష్టానం బి ఫారం ఇవ్వకుంటే అధిష్టానాన్ని ఒప్పించి నేను ఎమ్మెల్సీగా బి ఫార్మ్ ఇప్పించడం జరిగిందనీ, కాంగ్రెస్ పార్టీ మీటింగులో ప్రాణం పోయినా తప్పు చేయనని చెప్పి నామినేషన్ రోజు సింగిల్ గా వెళ్లి విత్ డ్రా చేసుకున్నాడు. నమ్మకంతో పార్టీ టికెట్ ఇస్తే అమ్ముడుపోయాడు అలాంటి వ్యక్తి నాపై బురుధ చల్లాలని చూస్తున్నాడు అన్నారు. అలాంటి వ్యక్తి ఈ రోజు నాకు 100 ఎకరాలు ఉందని బద్నాం చేస్తున్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎవరి వద్ద ఒక్క రూపాయి ఆశించలేదు మొన్నటిదాకా మూడు నెలల పాటు అబ్దుల్లా నగర్ శివారుపై మాట్లాడాడు, ఇప్పుడు అబ్దుల్లా నగర్ ఏమైంది.. సమస్య పరిష్కారం అయిందా.. అక్కడి రైతులకు న్యాయం జరిగిందా..?లేక నీకు న్యాయం జరిగిందా, ఇప్పుడెందుకు మాట్లాడటం లేదు మాస్టర్ ప్లాన్ లో నా ఇల్లు కూడా పోతుంది, గతంలో 40 ఫీట్లు ఉన్న రోడ్డు ఇప్పుడు 80 ఫీట్లు చేశారు.. అందులో నా ఇల్లు 20 ఫీట్లు పోతుంది అయినా రోడ్డు వెడల్పు అయితే మంచిదే కదా అన్నారు. అధికారంలో ఉంటే బురద జల్లే ప్రయత్నం చేస్తే ఒక అర్థం ఉంటుంది, 15 ఏళ్లుగా నేను అధికారంలో లేను.. నాకు మాస్టర్ ప్లాన్ కు ఎలాంటి సంబంధం లేదు, రైతులకు అండగా ఉంటా మాస్టర్ ప్లాన్ లో ఇండస్ట్రియల్ జోన్ పట్టణానికి దూరంగా చేయాలని కోరిన, 100 ఫీట్ల రోడ్డు కాకుండా 60 ఫీట్లు పెట్టాలని సూచించిన, నాపై అనవసర దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయాల్లో ఆరోగ్యకరమైన విమర్శలు ఉండాలి ఇలాంటివి కాదన్నారు. ఇన్నేళ్లు రమణారెడ్డి తండ్రి రాజిరెడ్డి నా గురువు అనే కారణంతో మాట్లాడలేదు, ఇప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో మాట్లాడాల్సి వస్తోందని దీనిని ప్రజలు గమనించాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస శ్రీనివాసరావు. గూడెం శ్రీనివాస్ రెడ్డి, పండ్లరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య



**నస్రుల్లాబాద్ డిసెంబర్ 21 (ప్రభాతవార్త)**
నస్రుల్లాబాద్ మండలం పరిధిలో అంకుల్ గ్రామం మాలత్ సోనీ ( 20) భర్త వేధింపులు తట్టుకోలేక మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. అంకుల్ తాండ గ్రామానికి చెందిన మలాత్ రామచందర్ (30) అతనికి రెండో పెళ్లి చేసుకున్నాడు. పెళ్లయిన తర్వాత భార్య భర్త ఇద్దరు కలిసి బతుకుతెరువుకు కోసం మహబూబ్నగర్ వలస వెళ్లి జీవనం కొనసాగిస్తున్నారు. గత ఆరు నెలల నుండి 6 నెల నుండి భార్యను భర్త అనుమానిస్తూ మానసికంగా శరీరకంగా బాధలు పెట్టగా భరించలేక పుట్టింటికి తల్లిదండ్రులు దగ్గరికి వచ్చింది. ఇదిలా ఉండగా నాలుగు రోజుల క్రిత భర్త భార్య దగ్గరికి వచ్చి ఇక మీదట బాగా చూసుకుంటానని ఇంటికి తీసుకువెళ్లి మంగళవారం రాత్రి నైలాన్ తాడుతో ఇంట్లో నీ దూలానికి ఉరివేసి ఆమె కుడి చేతిను మనీ కట్టును బ్లేడ్ తో కోసి పరారీ అయ్యాడు. చట్టరీతి చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరు తున్నారు. పోలీస్ కేసు నమోదు చేసుకొని మృతి దేయాన్ని పోస్టుమాష్టకు నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.

## రైతు బీమా చెక్కు పంపిణీ



**మాక్లూర్ ప్రభాతవార్త**
మాక్లూర్ మండలం మామిడిపల్లి గ్రామం రైతు నరసయ్య 20 రోజుల క్రితం చనిపోవడం కారణంగా వారి కుమారుడైన శ్రీకాంత్ కు రైతు బీమా కింద ఐదు లక్షల చెక్కును సర్పంచ్ మల్లారెడ్డి, మండల వ్యవసాయ అధికారి పద్మ లబ్ధిదారుడికి చెక్కును పంపిణీ చేయడం జరిగింది. సర్పంచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని అమలు చేయడం వల్ల లబ్ధిదారుడికి ఐదు లక్షలు రూపాయల చెక్కును ఇవ్వడం వలన మృతి చెందిన కుటుంబానికి ఆర్థికంగా సహాయపడుతుందని వారన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**రెంజల్ ప్రభాతవార్త డిసెంబర్ 21 :**
రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సర్పంచ్ మర్ల షికారి రమేష్ కుమార్ అన్నారు. రెంజల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్నటువంటి మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థినిలతో ఆయన మాట్లాడి, విద్యా బోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి, ట్రిబుల్ ఐటీ లో సీటును సాధించాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఆయన వెంట కస్తూర్బా ప్రిన్సిపల్ శ్యామల ఉపాధ్యాయులు సుజాత, శిల్పా ,స్వప్న, తదితరులు ఉన్నారు.

## ప్రకృతి వనం, నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో

**రెంజల్ ప్రభతవార్తడిసెంబర్ 21 :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి ప్రకృతి వనం, నర్సరీలను ఎంపీడీవో శంకర్ తనిఖీ చేశారు. బుధవారం రెంజల్ మండలంలోని సాతాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రకృతి వనాలను మరియు నర్సరీలను ఎంపీడీవో పరిశీలించారు. నర్సరీలో ఉపాధి కూలీల చేత ఏర్పాటు చేసినటువంటి మొక్కల పెరుగుదల కోసం ఏర్పాటు చేసిన బెడ్డలను మరియు విత్తనాలకు సంబంధించిన వాటి యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొక్కలను పెంపకం చేపట్టిన తర్వాత హరితహారం లో అందించేందుకై సిద్ధం చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, కారోబార్ మంగు తదితరులు ఉన్నారు.

## గణితం పైన ఆసక్తిని పెంచుకోవాలి



**సిరికొండ,ప్రభాతవార్త**
విద్యార్థులు గణితం అంటే భయాన్ని విడనాడి, గణితం పైన ఆసక్తిని పెంచుకోవాలని సత్యశోదక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ రావుట్ల నరసయ్య అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని స్థానిక పాఠశాలలో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అలవోకగా పుస్తకం లేకుండా గణిత సహాయాన్ని నోటికి అప్పచెర్లపడంలో నేర్పురైన శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన అన్నారు అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పలు రకాల గణిత ఒలంపియాడ్ చదరంగం తదితర క్రీడలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో మాలదారులకు భిక్ష

**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా అయ్యప్ప మాలదారులకు ముఖ్యమంత్రి అభిమాని భిక్ష ఏర్పాటు చేశారు. పంటఖుర్ద్ గ్రామానికి చెందిన జొన్నల ప్రతాప్ రెడ్డి బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలదారులకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## చెత్త బుట్టల పంపిణీ



**బాన్సువాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త**
బాన్సువాడ పరిధిలోని 13 వ వార్డులో చెత్త బుట్టలను మున్సిపల్ కమిషనర్ రమేష్ తో కలిసి బుధవారం పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్. కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతు బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్దలు గౌరవ శాసనసభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి ఆదేశానుసారం బాన్సువాడ పట్టణం స్వచ్ బాన్సువాడ గా చేయాలన్న సంకల్పంతో ప్రతి వార్డులలో చెత్త ను మున్సిపాలిటీ వారు ఇస్తున్న బుట్టలలో తడి చెత్త పొడి చెత్త గా వేరు వేరు చేసి రోజు మున్సిపల్ ఆధ్వర్యంలో పంపించే చెత్త ఆటో లో వేసి పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సంధర్భంగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. చైర్మన్ తో మున్సిపల్ కమిషనర్ రమేష్,స్థానిక కౌన్సిలర్ బాడి శ్రీను,నార్ల ఉదయ్,కుషాల్ సర్,భాగ్యశ్రీ రమేష్,మల్లేష్,సాయి,వార్డు ప్రజలు ఉన్నారు.

## విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలి



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
పట్టణంలో రేపటినుండి మూడు రోజులపాటు విద్యుత్ సం ఘరాలో అంతరాయం ఉంటుందని పట్టణ సర్పంచ్ తునికి వేణు సూచించారు. పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు కొనసాగు తున్నందున రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించడం జరుగుతుందని, ఇందులో భాగంగా చెట్లకు విద్యుత్ వైర్లు అడ్డంగా ఉన్నందున, విద్యుత్ వైర్లను తొలగించి చెట్లను తొలగించడం జరుగుతుందని, అందువల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, పట్టణ ప్రజలు సహకరించాలన్నారు.

## దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మృతి బాధాకరం



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సోమయ్య అకాల మరణం పట్ల సిద్ది రామేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధ వారం ఆయన మాట్లాడుతూ సోమయ్య దేవాలయ అభి వృద్ధికి ఎంతో కృషి చేశాడని, సిద్ది రామేశ్వర ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని, ఆయన మృతి తనను కలిసిందని, ఈ సం దర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## స్వగ్రామం చేరుకున్న సాయిలు మృతదేహం



**మాక్లూర్ ప్రభాతవార్త**
మాక్లూర్ మండలం గుత్ప గ్రామానికి చెందిన ఏడ గొట్టు సాయిలు అబుదాబిలో అనారోగ్య కారణంగా మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు కూతుర్లు, తల్లి ఉన్నారు. ఆయన మృత దేహాన్ని విమానంలో హైదరాబాద్ కు తరలించగా పియుసి చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి స్వయంగా చొరవ తీసుకొని అంబులెన్స్ ఏర్పాటు చేసి హైదరాబాద్ నుంచి సాయిలు పార్థివ శరీరాన్ని స్వస్థలం అయినా గుత్ప గ్రామానికి చేర్చడం జరిగింది .తన భర్త మృత దేహాన్ని ఇంటికి తెప్పించడంతో ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని మృతుడి భార్య తెలిపింది.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

**ప్రభాతవార్త భీంగల్**
నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోఈరోజు పిసిసి ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ ఈరవత్రి అనిల్, రెండోసారి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమి ంపబడిన మానాల మోహన్ రెడ్డి,పిసిసి ఉపాధ్యక్షులుగా తాహెర్బిన్ హంధాన్ మొదటిసారి భీమ్గల్ మండలానికి వచ్చిన సందర్భంగా వారికి భీమ్గల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొదిరే స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో పార్టీ బలోపేతానికి మరియు కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికలలో విజయం సాధించడానికి ప్రతి ఒక్క కార్యకర్త ముందుండి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులు వేణు రాజ్, వేల్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి ,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరికొండ గంగారెడ్డి. భీంగల్ పట్టణ అధ్యక్షులు జెజె నర్సయ్య.ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పరస అనంతరావు. యువజన మండల అధ్యక్షులు అవినాష్.యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి వాక మహేష్. చిట్టాపూర్ ప్రవీణ్. రహిమాన్. జాన్సన్.సమి మరియు తదితరులు పాల్గొన్నారు.

